దుర్గంధానికి కేరాఫ్... ఎంపీడీవో కార్యాలయం

- వ్యర్థాలతో నిండిన కార్యాలయ ఆవరణ
- వీరికి పరిశుభ్రత పట్టదా...

విశాలాంధ్ర - ఆమదాలవలస: ప్రభుత్వ కార్యాలయం స్వచ్ఛతకు మారుపేరుగా ఉండాల్సిన తరుణంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంపీడీవో కార్యాలయం దుర్గంధ భరితంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై శిక్షణలను అందించే అధికారులు ఆ కార్యాలయంలో ఉండే అపరిశుభ్రతను పరిశీలించిన పాపాన పోలేదు. సమావేశ మందిరంలో కూడా చిందరవందరిగా కుర్చీలు తిను బండారాల వ్యర్థాలు అక్కడే ఉండటం అధికారులకు పట్టదని పలు విమర్శలు ఉన్నాయి. వీరికి పరిశుభ్రత పట్టదా అని వాదన వినిపిస్తుంది. వ్యర్థాలు కార్యాల యావరణంలోనే కాకుండా సమావేశ మందిరంలో కూడా ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమైన తెలుస్తుంది. పరిసరాల పరిశుభ్రత పాటించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర పేరున కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రతి నెలలో మూడవ శనివారం కార్యాలయాలు శుభ్రంగా ఉంచాలని అధికారులను పాలకులు ఆదేశించినప్పటికీ అటువంటి దాఖలాలు ఆముదాలవలస మండల అభివృద్ధి కార్యాలయంలో కనిపించడం లేదు. కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే మండల కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు పథకాలపై శిక్షణ కార్యక్రమాల్లో శిక్షణ ఖర్చుల్లో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని సిబ్బందికి అందిస్తున్నారు. అటువంటి కార్యక్రమంలో తిన్న టువంటి ఆకులను కూడా కార్యాలయావరణంలోని వేస్తూ అపరిశుభ్రతకు ఆసరా కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల పారిశుధ్యం మౌలిక వసతులు కల్పనపై సమావేశాలు నిర్వహించినప్పుడు సిబ్బందికి అందించే స్నాక్స్ ఇతర తినుబండారాలను అక్కడే పడి వేయడం వలన పారిశుద్ధ్యం నెలకొంటుంది. దీంతో దుర్గంధం వెదజల్లి అక్కడ ఉండే సిబ్బంది అనారోగ్యం పాలు పడతారని తెలిసినప్పటికీ అధికారి మౌనముద్ర వహిం చడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం పరిశుభ్రతపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కనీసం అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు ఉన్నాయి. పాలకులు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నప్పటికీ 30 మంది గ్రామపంచాయతీలకు అవసరమైన కార్యాలయం ఇలా దుర్గంధ భరితంగా ఉండటం అధికారులు తీరుకు నిదర్శనమని తెలుస్తోంది.

క్రీడల్లో విద్యార్థులు జాతీయస్థాయికి ఎదగాలి: ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - నరసన్నపేట: విద్యార్థులు క్రీడల్లో గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం మండలంలోని ఉర్లాంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అత్యవసరమని, పోటీ తత్వం పెరుగుతున్న నేటి రోజుల్లో క్రీడల్లో కూడా ఉన్నతంగా రాణించాలని అన్నారు. క్రీడల వలన ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు విస్తరిస్తాయని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొందర, కూరాకుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దామోదర నరసింహులు, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, పీఏసీఎస్ అధ్యక్షులు ఇసా అప్పారావు, టీడీపీ నాయకులు జల్లు చంద్రమౌళి, గొద్దు చిట్టిబాబు, అడపా చంద్రశేఖర్, పూతి రమణ, డబ్బీర్ కిరణ్ చంద్ పట్నాయక్, రావాడ కృష్ణారావు, కుంభ్యాన బాబ్జి, దుల్ల ఆనంద్, ఎంఈఓ-2 పి.దాలి నాయుడు, ఉర్లాం పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులకు న్యాయం చేయండి

- ఆర్డీవో సాయి ప్రత్యూష

విశాలాంధ్ర-పోలాకి: రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన వ్యవసాయ పంటకు మిల్లర్స్ న్యాయం చేయాలని శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష అన్నారు. గురువారం ఈదులవలస జేవీ రైస్ మిల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు రైతులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత మిల్లర్స్‌పై ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ శివ వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర- సోంపేట: రైతు సంక్షేమానికి పలు సంక్షేమ పథకాల ద్వారా నిరంతరం కృషి చేస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. ఈ మండలం మామిడిపల్లి గ్రామంలో గురువారం రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్దేశం లక్ష్యాన్ని రైతులకు వివరించారు. రైతుల తలసరి ఆదాయం మరింతగా పెంచాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. డిమాండ్ కు తగ్గ పంటలు సేంద్రీయ విధానంలో సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ప్రతినిధి మద్దిల నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు మద్దు కుమార్, సురాడ చంద్రమోహన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పలాస ఏపీ ఎన్జీఓస్ ఎన్నికలు ఏకగ్రీవం

పలాస అధ్యక్షులుగా బోనెల గోపాల్

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ సొంత మైదానం ఆవరణలో గల ఎన్జీవోస్ సంఘ భవనంలో గురువారం ఏపీ ఎన్ జీవోస్ ఎన్నికలు జరిగాయి. డిప్యూటీ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ కమిషనర్ రాయి వేణుగోపాల్, శ్రీకాకుళం టౌన్ అధ్యక్షులు బొత్స శ్రీనివాసరావు, కోపరేటివ్ అధికారి కె.రవికుమార్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం ఆధ్వర్యంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. పలాస యూనిట్ అధ్యక్షులుగా బోనెల గోపాల్, కార్యదర్శి బి.ఉపేందర్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ పట్నాయక్, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, ట్రెజరర్ ఉదయ్ శంకర్ పాత్రో, ఉపాధ్యక్షులు సద్గుణబాబు, కొర్ల కళ్యాణ్ బాబు, వి.త్రివేణి, యు.లత, జాయింట్ సెక్రటరీ బాలు, ప్రగడగిరి ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సభ్యులు కే.జయరావు, రాధాకృష్ణ, జానకిరామ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో బియ్యానికి బదులు రాగులు పంపిణీ

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలోని రేషన్ కార్డుదారులకు ఈనెల 27 నుంచి డిసెంబర్ నెల కోటాలో బియ్యం బదులుగా మూడు కిలోల వరకు రాగులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం వెల్లడించారు. ప్రజలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ కార్డుదారులకు డిసెంబర్ కోటాలో బియ్యానికి బదులుగా మూడు కిలోల వరకు ఉచితంగా రాగులు అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాగులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి రేషన్ దుకాణంలో రాగుల పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయని, లబ్దిదారులు తమ రేషన్ కార్డులతో సంబంధిత దుకాణాలకు వెళ్లి తీసుకోవాలని కోరారు.

డిసెంబర్ పెన్షన్ సొమ్ము విడుదల

విశాలాంధ్ర - కొత్తూరు: డిసెంబర్ నెలకు సంబంధించి సామజిక పెన్షన్‌ల నగదు విడుదల అయిందని ఎంపీపీడీ నిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 10562 లబ్ధిదారులు (పెన్షనర్‌లు) నగదు 46263000 రూపాయలు కాగా కొత్తగా స్పౌస్ కోట క్రింద మండలంలో కొత్తగా 12 మంది మహిళలకు పెన్షన్‌లు మంజూరైనట్టు తెలిపారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా డిసెంబర్ ఒకటో తేదీన లబ్ధిదారులకు నగదు అందజేస్తామని ఆమె తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు 40 క్రీడా దుస్తులను క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ మేరకు గురువారం వెలగల శ్రీనివాసరావు,బెందాళం విజయ్ కృష్ణ,ఆర్థిక సహకారంతో సుమారు రూ. 14 వేలు విలువచేసే క్రీడా దుస్తులను ఎంఈఓ-2, ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ ,విద్యా కమిటీ చైర్మన్ బల్లెడ శ్రీపతి, వైస్ చైర్మన్ బి ధర్మారావు చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి లు సుహాస్ కుమార్,జలజాక్షి తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనానికే "రైతన్న మీకోసం"

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రైతుల ప్రయోజనం కోసమే రాష్ట్ర ప్రభుత్వం "రైతన్న మీకోసం" కార్యక్రమం చేపడుతుందని మండల ప్రత్యేక అధికారి ఆర్.గద్దమ్మ, ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్ర కుమార్ అన్నారు. గురువారం మండలం గండిపేట గ్రామంలో "రైతన్న మీకోసం"వారోత్సవాలు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో యాంత్రీకరణ విధానం, సాగునీటి యాజమాన్యం, నీటి భద్రతనుండి ఏగ్రి టెక్ వరకు వివరించారు. ప్రభుత్వం అమలు చేసే ఐదు సూత్రాలను రైతులకు తెలియజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రైతు అభ్యున్నతే ప్రభుత్వం ధ్యేయం: ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: రైతన్నల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండలంలో గల మర్రిపాడు సి గ్రామంలో గురువారం జరిగిన "రైతన్న మీకోసం "కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నాదని అనేక అంశాలపై మాట్లాడారు. స్థానిక ప్రజలు అందించిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పాతపట్నం ఏఎంసి చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, స్థానిక సర్పంచ్ రవ్వల అనురాధ, రవ్వల గణపతి రావు, మాజీ మండల అధ్యక్షులు బైరిసింగి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనపాన రాజశేఖరరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు బస్వ పరమేశ్వర్ రెడ్డి, మహిళా నాయకురాలు ధరణి, మాజీ సర్పంచ్ బూర్లె లలిత కుమారి, జాడుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పైడి రాజు, తహశీల్దారు పాపారావు, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, అధికారులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే..

పౌర సమాజం మౌనం వీడి స్పందించాలి
వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల పిలుపు

విశాలాంధ్ర - విశాఖ: ఆదివాసీలను, వారికి అండగా నిలబడిన మావోయిస్టులను రాజ్యాంగానికి, క్రిమినల్ చట్టాలకు విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపుతున్నాయని వక్తలు విమర్శించారు. వామపక్ష పార్టీలు, పౌర, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ సరస్వతీ పార్కు నుండి జగదాంబ జంక్షన్ మీదుగా కలెక్టరాఫీసు వరకూ ఎన్‌కౌంటర్లకు నిరసనగా ప్రదర్శన జరిగింది. అడవుల్లోని సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లకు, పీసా చట్టానికి, అటవీ హక్కుల చట్టానికి, పర్యావరణ చట్టాలకు వ్యతిరేకంగా వందకు పైగా ఒప్పందాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుదుర్చుకున్నాయని అన్నారు. ఈ ఒప్పందాల అమలుకు ఆటంకంగా ఉన్నారని ఆదివాసీలను, మావోయిస్టులను చట్ట విరుద్ధంగా చంపుతున్నారని ధ్వజమెత్తారు. ఒకవైపు మావోయిస్టులను కాల్చి చంపుతూ మరో వైపు పెద్ద ఎత్తున అడవుల్లో లక్షలాది చెట్లను నరికి వేస్తున్నారని, పెద్ద ఎత్తున మైనింగ్ కార్యకలా పాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు జె.వి. సత్యనారాయణమూర్తి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర నాయకులు వై.కొండయ్య, పార్టీ విశాఖ, విజయనగరం జిల్లాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, సిపిఐ విశాఖ జిల్లా సమితి కార్యదర్శి షేక్ రహమాన్, ఎస్.యు.సి.ఐ. నాయకులు గోవిందరాజులు, ఎంసిపిఐ నాయకులు పట్నాయక్, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మీ, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి. శ్రీరామమూర్తి, సిపిఐ ఎంఎల్ ప్రజా పోరు నాయకులు మహిత, న్యాయవాది కె.పద్మ, న్యాయవాదులు పల్లెటి అప్పారావు, చలం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కె. నిర్మల, సిపిఐ జిల్లా సమితి సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్, సత్యనారాయణ, దళిత హక్కుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జెవి ప్రభాకర్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రోహిణి, కార్యదర్శి ఇందిర, జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు. జిల్లా కార్యదర్శి బేగం, అధ్యక్షురాలు వనజ, మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం పూర్వ అధ్యక్షులు కె. రవి, నగర కన్వీనర్ ఈసర లక్ష్మి, కో కన్వీనర్ రూప, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు డి.ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, ఐ.ఎఫ్.టి.యు. జిల్లా ఉపాధ్యక్షులు ఎం.తిరుపతిరావు, కార్యదర్శి సిహెచ్.వెంకట్రావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు అచ్యుతరావు, కార్యదర్శి రాంబాబు, దళిత హక్కుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నెయ్యల నాగభూషణ రావు, సిహెచ్ కాసుబాబు, ఏఐటుయూసీ జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు, జిల్లా ఉపాధ్యక్షులు జేడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బయో సిఎన్‌జి, బయోమైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తికరం

- కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌లో గల బయో సిఎన్‌జి (బయో గ్యాస్), బయో మైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తినిచ్చిందని, బయో మైనింగ్ ఫిబ్రవరి నెలాఖరకు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని, కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖా, స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా అధికారులకు సూచించారు. గురువారం ఆమె కాపులుప్పాడలో గల డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న బయో గ్యాస్, బయో మైనింగ్ ప్లాంట్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ కాపులుప్పాడలోని బయో గ్యాస్ ప్లాంట్ ఎప్పుడు మొదలైందని, రోజులో ఎన్ని టన్నులు గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందని, గ్యాస్ రేటు ఏ విధంగా ఉందని, బయో గ్యాస్ ప్లాంట్‌కు వ్యర్థాలను ఏ విధంగా సేకరిస్తున్నారని ఆరా తీశారు. బయో గ్యాస్ ప్లాంట్ నిర్వహిస్తున్న వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కేవిఎస్ రాజు మాట్లాడుతూ రోజుకు 30 టన్నుల వెజిటబుల్, ఫుడ్ వేస్ట్ ప్లాంట్‌కు వస్తుందని, వాటి ద్వారా సుమారు 1000 కేజీలు బయో సిఎన్‌జి (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) ఉత్పత్తి జరుగుతుందని, 30 వేల లీటర్లు లిక్విడ్ ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ ఉత్పత్తి జరుగుతుందని, అది రైతులకు, నగరంలో జీవీఎంసీ అభివృద్ధి చేస్తున్న గార్డెన్‌లకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎస్‌వి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎల్.రవి కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పిఎస్ఆర్ మూర్తి, శానిటరీ సూపర్వైజర్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్న ప్రసాదానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్యాన్న ప్రసాద పథకానికి లక్ష రూపాయలు విరాళంగా భక్తులు సమర్పించారు. విజయవాడకు చెందిన రామక్రిష్ణ, నూకరత్నం దంపతులు రూ.1,00,116/- విరాళంగా సీనియర్ గుమాస్తా సూర్యనారాయణకు అందజేశారు. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్నా 9491000635 నెంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.

బంగాళాఖాతంలో తుఫాన్

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతంలో తుపానుకు 'దిట్వా'గా నామకరణం చేశారు. ఉత్తర వాయువ్య దిశగా కదులుతున్న దిట్వా తుపాను ఈనెల 30కి తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాలకు సమీపించనున్న తుపాను శుక్రవారం నుంచి కోస్తాంధ్రలో 35-45 కి.మీ వేగంతో ఈదురు గాలులు అన్ని పోర్టుల్లో రెండో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ నెల 30న ఆయా జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన, 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

పోలీస్ కమిషనరేట్‌లో రికవరీ మేళా

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: విశాఖపట్నం పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి పోలీస్ కమిషనరేట్లో నిర్వహించిన రికవరీ మేళాలలో పాల్గొన్నారు. దొంగిలించబడిన వస్తువులను ప్రజలకు అప్పగించారు. ఈ మేళాలలో నెలవారీగా స్వాధీనం చేసుకున్న విలువైన ఆస్తులు, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, బంగారు ఆభరణాలు, ఇతర దొంగతనం కేసుల్లో రికవరీ చేసిన వస్తువులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ

అక్టోబర్ 2025లో విశాఖపట్నం నగరంలో వివిధ ఆస్తి నేరాల కింద మొత్తం 83 ఆస్తి నేరాల కేసులు నమోదయ్యాయన్నారు. డిసిపి (క్రైమ్స్) సమర్థవంతమైన పర్యవేక్షణలో 58 కేసులను గుర్తించి, వివిధ విభాగాలలో 77 మంది నేరస్థులను అరెస్టు చేసి, రూ.37,03,480/- విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు. పైన పేర్కొన్న ఆస్తితో పాటు రూ.75,00,000/- విలువైన 500 మొబైల్‌లను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం రూ.1,12,03,480/- విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు.

తర్లువాడలో "రైతన్న మీకోసం"

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకు కూరల సాగు చేస్తున్న రైతులను కలిసి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అల్లంసెట్టి మోహన్‌రావు, సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు, తాత్రాజు అప్పారావు, బాలి అయ్యప్ప, మజ్జి సన్యాసి నాయుడు, వ్యవసాయ శాఖ హార్టికల్చర్ అధికారి దేవి, వెటర్నరీ ఏహెచ్ సుజాత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వేగంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ఎంపిక, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై వివరించారు. ఆకు కూరల సాగులో రబీ డ్రై సోయింగ్ విధానం అమలు చేయాలని సూచించారు. ఈ పద్ధతిని అనుసరిస్తే భూమిలో పోషక విలువలు పెరిగి, సేంద్రీయ కార్బన్ స్థాయిలు మెరుగుపడుతాయని రైతులకు తెలియజేశారు.

సర్వే ఆఫ్ ఇండియాతో ఏయూ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర - విశాఖపట్నం: సర్వే ఆఫ్ ఇండియాతో ఆంధ్ర విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం పాలకమండలి సమావేశం మండలంలో ఒప్పంద పత్రాలపై ఏయు వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి.రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సర్వే ఆఫ్ ఇండియా అడిషనల్ సర్వేయర్ జనరల్ జి.వరుణ కుమార్‌లు సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పరిశోధన, ఇంటర్న్ షిప్ కల్పనతోపాటు సర్వే ఆఫ్ ఇండియాకు సంబంధించిన సమాచారాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అందించనున్నారు. ఈ అవగాహన ఒప్పందం ఐదు సంవత్సరాల కాలానికి చేసుకున్నారు. సర్వే ఆఫ్ ఇండియాలో అర్హత కలిగిన సిబ్బందికి ఎం.ఈ, ఎంటెక్, పీహెచ్డీ వంటి కోర్సులను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పూర్తిచేసే అవకాశం కల్పిస్తారు. యూజీ, పిజీ విద్యార్థులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ జియో ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీలో ఇంటర్న్ షిప్ అవకాశం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య వజీర్ మహమ్మద్, ఆచార్య డి.లలిత భాస్కరి, సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ బి.సి. పరీడా, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో బిజినెస్ ఇన్నోవేషన్స్‌పై సదస్సు

విశాలాంధ్ర - మధురవాడ: సుస్థిర సమాజ అభివృద్ధికి సరికొత్త వాణిజ్య నమూనాలు అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 150 మందికి పైగా పరిశోధకులు, పారిశ్రామిక వేత్తలు, ప్రణాళికా నిపుణులు, వాణిజ్య నిపుణులు ఈ సదస్సుకు హాజరయ్యారు. అమెరికాలోని పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అనగప్ప గుణశేఖరన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తూ కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా, సమాజ హితంగా, డిజిటల్ పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నూతన వాణిజ్య నమూనాలను రూపొందించుకోవలసి ఉంటుందన్నారు. వ్యర్థాల నుంచి రీసైక్లింగ్ పద్ధతిలో సంపదను సృష్టించే విధంగా సర్క్యులర్ ఎకానమి ప్రపంచ దేశాలకు అవసరమన్నారు. నూతన వ్యాపారాలు పర్యావరణానికి మేలు చేసేవిగా ఉన్నప్పుడే దీర్ఘకాలం మనుగడ సాగించగలవన్నారు. సుస్థిర అభివృద్ధి నినాధం ప్రస్తుతం నిర్వహణలో ఉన్న పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు ఎదగడానికి ఒక మంచి అవకాశంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో హంగ్‌కాంగ్ విశ్వవిద్యాలయం డిజిటల్ ఇన్నోవేషన్ నిపుణుడు డాక్టర్ కె.ప్రసన్న, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, నిర్వాహక కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు, సదస్సు సహ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్.సాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

POLICE NOTICE

In connection with Chennai CBCID, ATC CBCID, ATC Cr. No. 09/2004, registered under Sections 3(2)(a), 4(1), 5(1), and 6(1) of the Immoral Traffic (Prevention) Act, the accused, Padma @ Kandaveli Sathayavathy, W/o (Late) Acha Rao, residing at Banoji Thotta, Balacheruvu Road, Near Vivekananda Public School, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh has been declared as a Proclaimed Offender. During the course of inquiry, it was found that the accused had left her known address and was deliberately absconding to evade the execution of the warrant, and local enquiries confirmed that she was concealing herself to avoid arrest. In Chennai CBCID, ATC Cr. No. ATC Cr. No. 09/2004 taken on file as C.C. No. 240/2014, the said accused was required to appear before the Court on 30.12.2025 at 10.00 a.m., but she failed to do so. Hence, the Hon'ble Judicial Magistrate Court-I, Thiruvallur has ordered the issuance of a Proclamation under Section 82 Cr.P.C., directing the accused to appear before the Court within the time specified.

By order
JM I court, Thiruvallur

రాష్ట్ర కలింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్ర బి.సి సాధికారిక కళింగ కోమటి కన్వీనర్ బోయిన గోవిందరాజులు నియమిస్తూ జీవో విడుదల ఆయనట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నాయుడు తాజాగా గురువారం సాయంత్రం వెల్లడించారు. త్వరలో జీ.వో అధికారికంగా విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా బోయిన గోవిందరాజులు మాట్లాడుతూ కింజరాపు కుటుంబానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నాకు ఇచ్చిన ఈ పదవికి వన్నె తెచ్చి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అనునిత్యం మరిన్ని సేవలందిస్తానని, నాకు ఈ పదవి అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. అచ్చెన్నాయుడు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

చెరువు ఆక్రమణపై పోరాటం ఉధృతం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీ పరిధిలోగల బిరుసువాడ రెవెన్యూలో ఆక్రమణలకు గురైన చెరువు పై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని రైతులు పేర్కొన్నారు. సర్వే నంబర్ 202 లో గల కొత్త బంధ చెరువు ఆక్రమణపై అధికారులతో కలిసి అనేక మంది రైతులు గురువారం చెరువు వద్దకు వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు రెవెన్యూ అధికారుల ఎదుట నినాదాలు చేశారు. ఐదు ఎకరాలు పైగా ఉన్న చెరువు ఆక్రమాలతో బక్క చిక్కి రెండు ఎకరాలకు కూచించుకుపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర సమరయోధుని పేరుతో ఈ చెరువును ఒక వ్యక్తికి ఎలా కేటాయిస్తారని రైతులు ఇక్కడ పరిశీలనకు వచ్చిన డిప్యూటీ తాసిల్దార్ మహేష్ కుమార్, మండల సర్వేయర్ నాగేశ్వరరావు లను ప్రశ్నించారు. రికార్డుల ప్రకారం చెరువు స్థలానికి సరిహద్దులు వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. చెరువుకు అనుకొని ఆయకట్టు భూములకు పంటలకు నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు గుర్తు చేశారు. ఇదే చెరువు మీదుగా లేఔట్లకు రోడ్ల నిర్మాణం చేయుటకు ఎలా అనుమతులు ఇచ్చారని రైతులు ప్రశ్నించారు. అనుమతులు తాము ఇవ్వలేదని అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా 202 సర్వే నంబర్ లో 1968 లోనే సబ్ డివిజన్ జరిగినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే సబ్ డివిజన్ జరిగిన తీరు ను రైతులు తప్పుపడుతున్నారు. సబ్ డివిజన్ చేసినప్పుడు సంబంధంలేని సర్వే నెంబర్లు ఎలా ఇచ్చారని రైతులు పేర్కొంటున్నారు. ఈ చెరువుల విషయంలో నిజా నిజాలు వెంటనే నిగ్గు తేల్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు రైతుల పోరాటం ఆగదని తేల్చి చెబుతున్నారు.రెండు మూడు రోజుల్లో గా సర్వే :దీనిపై రెవెన్యూ డిటి సర్వేయర్లు మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో గా సర్వే చేపట్టి చెరువు సరిహద్దులు నిర్ణయిస్తామని పేర్కొన్నారు. దీనిపై నివేదికను తాసిల్దార్ కు అందజేస్తామని అన్నారు. ఇందుకు సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బీన ఆనంద్, పొందూరు రాజు, తోట ఢిల్లీ, పొందూరు బాలరాజు, రంగోయి ప్రకాష్, దున్న జోగారావు, కాంచన రాఘవ దాసు, జుత్తు కృష్ణారావు, గుజ్జల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

చెత్తపై నిర్లక్ష్యం వహిస్తే సహించను: కూన రవి కుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: వీధుల పైకి వచ్చే చెత్తను నిర్లక్ష్యంగా వెదజల్లితే సహించేది లేదని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు గురువారం ఉదయం పట్టణంలో కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు షాపులో యజమానులకు డస్ట్ బిన్ వాడుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని అన్నారు. ఇక్కడ పెట్టిన డస్ట్ బిన్నులు పోతున్నాయని ఒక వ్యాపారి సమాధా నం చెప్పడంతో విధిగా డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని లేకుంటే ట్రేడ్ లైసెన్స్ క్యాన్సిల్ చేస్తానని హెచ్చ రించారు. పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అందుకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని కోరారు. రోడ్లు పై చెత్త వేయడంపై షాపు యజమానులను, ఇంటి యజమానులను పిలిచి మాట్లాడారు. చెత్త వేసేటప్పుడు చెత్త డబ్బా లోనే వేయాలని ప్రజలకు సూచించారు. రోడ్లకు విరువైపులా తోపుడు బండ్లు, కూరగాయల షాపులు పెట్టడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయని వాటిని తొలగించాలని కమిషనర్ తమ్మినేని రవి కి ఆదేశిం చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కూరగాయల షాపులు, కొబ్బరి బొండాల షాపులు రోడ్డు మీద పెట్టి విద్యార్థులకు ఇబ్బందులు కలుగు తున్నాయని పలువురు ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తెచ్చారు. ఆ ఆవరణలో ఎటువంటి తాత్కాలిక కూరగాయల, కొబ్బరిబోండల షాపులు ఉండరాదని వాటిని తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ఉదయం పూట శానిటేషన్ పరమ అధ్వాన్యముగా ఉందని మునిసిపాలిటీలో ఉన్న సచివాలయ సిబ్బంది సరిగ్గా పనిచేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే కొనసాగితే సచివాలయం సిబ్బందిపై చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఎమ్మెల్యే రవికుమార్ బైకుపై ప్రయాణించి ప్రజల యొక్క సమస్యలను తెలుసు కున్నారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్క రించారు. భవిష్యత్తులో శానిటరీ పనివార ల కొరత ఉంటుందని ఇప్పటినుంచి చెత్త సమస్యలు సత్వరం పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయం సిబ్బంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

"రైతన్న కోసం"మాట్లాడే అర్హత టిడిపి కి లేదు

- వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం చేస్తున్న లిరైతన్న కోసంలి కార్యక్రమం బూటకమని, అది రైతులను మోసం చేసే కార్యక్రమం అని, తెదేపా ప్రభుత్వం రైతాంగాన్ని తీవ్ర మైన మోసం చేస్తుందని ఆమదాలవలస నియోజక వర్గ వైసిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రైతులు పూర్తిగా అన్యాయానికి గురయినారని సంవ త్సరానికి రూ. 20,000 రైతు భరోసా ఇస్తానని చెప్పి ఈ రెండు సీజన్లకు రూ. 40,000 ఇవ్వాల్సింది పోయి రూ. 5,000 చేతిలో పెట్టి రైతుని ఎక్కిరించారని, అలానే జగనన్న అధికారంలో ఉండగా రైతుకు ప్రతి ఒక్క ఎకరాకు ఉచితంగా పంట భీమా చేయించి ఏదైనా ప్రకృతి విపత్తు జరిగి పంట నష్టం కలిగితే పంట మొత్తాన్ని భీమా రూపంలో వచ్చే ఏర్పాటు చేసే వారని, ఇప్పుడు ఉచిత పంట భీమా పథకాన్ని

పూర్తి గా చంద్రబాబు ఎత్తివేసారని విమర్శించారు. సీజన్లో ఒక్క యూరియా బస్తా కోసం రైతును ఎన్ని ఇబ్బం దులు పాలు చేసారో రైతులు ఎప్పటికీ మరిచిపోరని, యూరియా బస్తా కోసం రైతుని పచ్చ కండువా కప్పు కొని, పచ్చ జెండా ఇంటి మీద కట్టమనడం ఎంతటి దారుణమో ప్రజలంతా ఆలోచించాలని అన్నారు. రైతుని అందుకోలేని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒక్క టేనని చింతాడ రవికుమార్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, సరుబుజ్జిలి జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి శ్రీనివాసరావు, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వ రరావు, ఆమదాలవలస మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షు లు పొడుగు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పొన్నాడ చిన్నారావు, బద్రి రామారావు, కోవిలాపు చంద్రశేఖర్, అత్తులూరి రవికాంత్, కూన రామకృష్ణ, కృష్ణారావు, హేమంత్, ప్రసాద్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 85వ బ్రూస్లీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: స్థానిక ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో బ్రూస్లీ 85వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాకుళం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వై. పోలినాయుడు మాట్లాడుతూ బ్రూస్లీ అనే వ్యక్తి ప్రపంచంలో అద్భుతమని, యుద్ధకళల పితామహుడని, నిరంతరం 30 సంవత్సరాల నుంచి కళాశాల ప్రాంగణంలో శిక్షణ ఇస్తున్న గురువులు ఉండడం జిల్లాకు ఎన్నో బహుమతులు తీసుకురావడం జరిగిందని అన్నారు. అలాగే స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు గేదెల ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచానికి యుద్ధకళలను పరిచయం చేసిన బ్రూస్లీ జన్మదిన వేడుకలు క్రమం తప్పకుండా ప్రతీ ఏడాది చేసుకోవడం క్రమశిక్షణతో కూడుకున్నదన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు మార్షల్ ఆర్ట్స్‌లో బ్రూస్లీ ఆరాధ్యుడని కొనియాడారు. బ్రూస్లీ ఒక మార్షల్ ఆర్ట్స్ యోధుడే కాకుండా ఫిలాషఫీ తెలిసిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ బ్రూస్లీ అతి చిన్నవయస్సులోనే సమర్థవంతమైన విన్యాసాలు చేసి ప్రపంచ రికార్డులను చవిచూశారన్నారు. అంతేకాకుండా బ్రూస్లీ చలన చిత్రాల్లో నటిస్తూ ప్రపంచానికి యుద్ధ కలలు విలువలను తనకు తాను రక్షించుకునేందుకు సినిమా పరిశ్రమ ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి అని అన్నారు. ముందుగా బ్రూస్లీ చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించారు.
అంతేకాకుండా గత మూడు సంవత్సరాల నుంచి తైక్వాండో క్రీడలు మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించిన పెద్దిన యశితకు వై. పోలినాయుడు చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఉషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్, సీనియర్ శిక్షకులు మురళీ కృష్ణ, లోకేష్, లక్ష్మణరావు, సాయిరాం, కొమర మోహన కృష్ణ, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అధికారుల తీరుపై కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం..!

బిల్లులు చెల్లించకపోతే అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయి..?
నూతన కమీషనర్ దృష్టి సారించాలని చైర్మన్ బల్ల గిరిబాబు సూచన..

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో చేసిన అభివద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక పోతే పనులు చేసేందుకు ఎలా ముందుకు వస్తారని, అదే విదంగా అమోదం తెలిపిన పనులకు టెండర్లు ఎందుకు పిలవడం లేదని కౌన్సిల్ సభ్యులు ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమీషనర్ శ్రీనివాస్ ఈ వ్యవహారంపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు సూచించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ మందిరంలో చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దువ్వాడశ్రీకాంత్ మాట్లాడుతూ కమీషనర్ వివిద శాఖలతో సమన్వయం చేసుకొని పలాసకాశీబుగ్గ మున్సిపాలిటీని అభివద్ధి పథంలో నడిపించాలని దానికి అందరు కౌన్సిలర్లు సహకరిస్తామన్నారు. గత కమీషనర్ నడిపేన రామారావు ఎంతో బాధ్యతగా అభివద్ధికి కషి చేశారని అదే తరహాలో కమిషనర్ శ్రీనివాస్ పనిచేయాలని కోరారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ జిల్లా కేంద్రం తరువాత పలాస కాశీబుగ్గ ఎంతో ప్రాముఖ్యత కలిగిన మున్సిపాలిటీ అని నూతన కమీషనర్ గా తన మార్కుతో అభివద్ధిచేసిచూపించాలన్నారు. కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా మాట్లాడుతూ గత పలు సమావేశాలలో ఎన్నో సమస్యలు అధికారులు దష్టిలో పెట్టినప్పటికీ ఇంత వరకు సమాదానం చెప్పడం లేదని అభివద్ధి పనులు జాప్యం జరుగుతుంటే ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. పారిశుద్యం, కాశీబుగ్గ శ్మశాన వాటిక అత్యంత దరిద్రంగా ఉన్నాయని పలు మార్లు ఫిర్యాదుచేసినాఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అక్కుపల్లి రోడ్డు ప్రారంభంలో మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ మంత్రి సిధిరి అప్పలరాజు శంకుస్థాపన చేసిన శిలాఫలకాలుఅక్కడకనిపించడంలేద నిఅవిఎక్కడ ఉన్నాయని, రోడ్డుకు అడ్డం అయితేపక్కనఅయినాపెట్టిప్రజాప్రతిని ధులనుగౌరవించవలసిన అవసరం లేదా అని ప్రశ్నించారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ శిలాఫలకాలను యధాస్థితిలో ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులను గౌరవించాలని అధికారులకు సూచించారు. కౌన్సిలర్ శర్వాన గీత మాట్లాడుతూ 10వ వార్డులో చేసిన అభివద్ధి పనులకు సంబంధించి గత నాలుగు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించాలని కోరుతున్నా అధికారులు స్పందించడం లేదని, మరో నెలలో బిల్లులు చెల్లించకపోతే మరి బిల్లులు కోసం అడగడం జరగదని తెలిపారు. కౌన్సిలర్లు పప్పల ప్రసాద్, దుర్గాశంకర్ పండాలు, మాట్లాడుతూ కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చెల్లిస్తున్న.. పాత పనులకు ఎందుకు బిల్లులు చెల్లించడం లేదని అధికారులకు ప్రశ్నిస్తుంటే గతంలో పని చేసిన ఎ.ఇ. బదిలీపై వెళ్లడం వల్ల దానికి సంబందించిన ఫైల్స్, మినిట్ బుక్కు కనిపించడం లేదనే సమాదానం చెబుతున్నారని అన్నారు. అధికారులు వస్తుంటారు.. వెళుతుంటారు.. ఫైళ్ళు కార్యాలయంలోఉండవా..అనిప్రశ్నించారు. దానికి సంబందించి బిల్లులు చేయరాఅంతనిర్లక్షమాఅని ప్రశ్నించారు.
నెలకుఒకసారికౌన్సిలర్లువస్తారుఅరునారు. ఇంకా ఏమి చేయలేరనే నిర్లక్ష్య దోరణి కనిపిస్తుందన్నారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ గతంలో అభివద్ధి పనులకు సంబందించి టెండర్లు పిలిస్తే కాంట్రాక్టరు కౌన్సిలర్ కలసి తాము ఈ పని చేస్తామని పరిస్థితి గతంలో ఉండేదని, నేడు టెండర్లు పిలిస్తే డిపాజిట్ సొమ్ము కౌన్సిలర్లుగా తాము కడతామని బ్రతిమిలాడుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదే విదంగా డిపట్టా భూములు కబ్జా జరుగుతున్నాయని వాటిని నియంత్రించాలన్నారు. చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించడం విషయంలో పదే పదే పదే సభ్యులు అడుగుతున్నా ఇంజినీరింగ్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం అవమానకరంగాఉందనిదీనిపైకమీషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కమీషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నేను నూతనంగా బాధ్యతలు చేపట్టానని, అవగాహనచేసుకొనిసమస్యలుపరిష్కరిండానికి చర్యలు చేపడతానన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అచ్చెన్న

-అభివృద్ధిలో ఆయన సంకల్పమే కార్యరూపం దాల్చింది
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి: ఇలవేల్పు, ఉత్తరాంధ్ర జిల్లాల కొంగు బంగారం అయినా స్థానిక శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కళింగ వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు అన్నారు. గురువారం నాడు స్థానిక ఎన్టీఆర్ భవన్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 ...19 సంవత్సరాల మధ్య కాలంలో ఆయన తొలిసారి మంత్రిగా ఉన్న సందర్భంలో ఇదే ఆలయానికి మూడు కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయగా, అది కొంత అభివృద్ధికి దోహదపడిందని, అనంతరం అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం దేవాలయాన్ని పట్టించుకునే పాపాన పోలేదని , మళ్లీ ఇప్పుడు అధికారం చేపట్టిన తర్వాత తెలుగుదేశం, కూటమి ప్రభుత్వమే దేవాలయాల అభివృద్ధికి కంకణం కట్టుకున్నయన్నారు. ఇందులో భాగంగానే స్థానిక శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయానికి ఐదు కోట్ల రూపాయలు, టెక్కలి మండలం రావివలస శ్రీ ఎండల మల్లికార్జున స్వామి ఆలయానికి మూడు కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయించి ఆలయాల అభివృద్ధికి నడుం కట్టారన్నారు. ఇందుకు మంత్రి అచ్చం నాయుడు కృషి అభినందనీయమన్నారు. కింజరాపు కుటుంబానికి కోటబొమ్మాలి ప్రజలు ఎంతగానో రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధితో పాటు, దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయాల అభివృద్ధి లోను ఎంతో చొరవ చూపుతున్న మంత్రి అచ్చం నాయుడు చొరవతో ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా, ఆధ్యాత్మికంగా విలసిల్ల బోతుందని ఆయన జోష్యం చెప్పారు. గత ఏడాది నుంచి కొత్తమ్మ తల్లి ఉత్సవాలు రాష్ట్ర పండుగలుగా నిర్వహించడంతోపాటు, మళ్లీ 5 కోట్ల రూపాయలతో ఈ ఆలయం అభివృద్ధి దిశగా పయనించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. కొత్తమ్మ తల్లి ఆలయ అభివృద్ధిలో భాగంగా రానున్న రోజుల్లో మొక్కులు చెల్లించుకునేందుకు వారాలతో సంబంధం లేకుండా నిత్య ప్రక్రియగా మారనుందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ఈ ప్రాంత యువతి, యువకులకు ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర మంత్రి అచ్చంనాయుడు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారని, అది కూడా త్వరలోనే రూపుదిద్దుకుంటుందని గోవిందరాజులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో బాణాసంచా కాల్చి పండగ వాతావరణం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరాడ గోవిందరావు, ఆలయ కార్యనిర్వాహక అధికారి వాకచర్ల రాధాకృష్ణ, అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త తంగుడు కృష్ణ స్వామి, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రిమ్మ, తో పాటు పలువురు నేతలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ పార్టీ నే నమ్ము కున్నాం

-వైస్ ఎంపీపీ వంగ పల్ల సావిత్రి లక్ష్మి నారాయణ

విశాలాంధ్ర-హిరమండలం: రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ నుండి బీసీ జెనరల్ రిజర్వేషన్ వస్తే తప్ప కుండా ఎంపీటీసీ కి గానీ సర్పంచ్ కు గానీ పోటీ చేసేందుకు సిద్ధం గా ఉన్నామని చొర్లంగి ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ వంగ పల్ల సావిత్రి ఆమె భర్త వంగ పల్ల లక్ష్మి నారాయణ లు గురు వారం విలేకరుల సమావేశం లో వెల్లడించారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ సావిత్రి లక్ష్మి నారాయణ లు మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ నే నమ్ముకున్నామని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గం ను ఎంతో అభివృద్ధి చేసిందని 2014 సంత్సరం లో 2019 లో వైసీపీ నుండే ఎంపీటీసీ గా వంగ పల్ల సావిత్రిపోటీ చేసి గెలుపొందడం జరిగిందని 2009 లో చొర్లంగి గ్రామ పంచాయతీ కి ఉపసర్పంచ్ గా వంగ పల్ల లక్ష్మి నారాయణ బాధ్యత లు చేపట్టిపంచాయతీ ని ఎంపీటీసీ పరిధిలో ని గొట్ట, చొర్లంగి, తుంగతాంపర పంచాయతీ లను అభివృద్ధి బాటలో నడిపించడం జరిగిందని ప్రజలు తో కలిసి మెలసి ఉండి వారి కష్టసుఖాల్లో పాలు పంచు కుంటూరాజకీయ జీవితం సాగిస్తూ ఉన్నామన్నారు.. 15 సంత్సరాలు గా రాజకీయ జీవితం లో ఎన్నో ఒడిదోడుకులు ను అదిగ మిస్తూ ఎంపీటీసీ పరిధిలో ని మా ఓటర్లు మన్ననలు పొందామన్నారు రాష్ట్రమాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు హయాంలో కళ్ళట గ్రామం నుండి చొర్లంగి గ్రామం వరకు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు జరిగి త్రాగు నీరు అందించామన్నారు ఎంపీటీసీ పరిధిలో ని పంచాయతీ లుల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ లు నిర్మించడం జరిగిందన్నారు రానున్న ఎన్ని కల్లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం కావడం తథ్యమని ఈ రాష్ట్ర భవిష్యత్తు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని సీఎం జగనన్న ప్రవేశపెట్టిన పథకాలనే పేర్లు మార్చిరాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తూoదని ఈ సందర్భంగా గుర్తు చేశారు... తూర్పు కాపు సామజిక వర్గం నకు చెందిన వారిమి రిజర్వేషన్ ప్రాతి పాధికాన వస్తే స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ లో ఉంటాం లేకుంటే మా అభ్యర్థులు ను బరిలో కి దింపు నున్నామని వంగ పల్ల సావిత్రి లక్ష్మి నారాయణ లు వెల్లడించారు...

గోనకపాడులో గ్రిక్స్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - సోంపేట: మండలం కొర్లాం పంచాయతీ గొనకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రిక్స్ పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ ప్రతినిధి రామ్ బుడ్డి గణపతి పోటీలను ప్రారంభిస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశలో చదువుతోపాటు క్రీడల పట్ల కూడా మంచి ఆసక్తి కనబరిచి మంచి నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయిలో మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు ఎస్.జోరాడు, కృష్ణంరాజు, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరం

విశాలాంధ్ర-కవిటి: విద్యాభివృద్ధికి దాతలు సహకారం అవసరమని ఎంఈవో ధనుంజయ మజ్జి అన్నారు. కవిటి మండలం బార్లపుట్టుగ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇది గమనించిన ఆ గ్రామానికి చెందిన కొర్రాయి. పద్మనాభం రూ.15 వేలు ఆర్థిక సాయంతో పాఠశాల చుట్టూ సిమెంటు స్తంభాలు వేసి కంచెను నిర్మించారు. దీనివలన పాఠశాల లోపలకు ఎటువంటి జంతువులు, ఆకతాయిలు వెళ్లి ఇబ్బంది కలిగించరని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.మురళీ, కె.జ్యోతి, ఎస్ఎంసీ చైర్మన్, తల్లిదండ్రులు పద్మనాభంను అభినందించారు.

అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యేబగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు/ నరసన్నపేట: రాష్ట్రంలోని అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని జలుమూరు మండలం, కూర్మనాధపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర బలమని, నీటి భద్రత నుండి అగ్రిటెక్ వరకు రూ.20 వేల వార్షిక సాయం వరకు రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్ర రైతాంగానికి నీటి భద్రతతో పాటు అగ్రిటెక్ వ్యవసాయం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, యాంత్రికరణ అనే ప్రధాన 5 విధానాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అన్నదాత నవ్వితేనే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవ్వుతోందని, దీనిలో భాగంగా ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి ఆదాయం, ప్రతి పంటకు గిట్టుబాటు ధర, ఇది మన ప్రభుత్వం ఇచ్చే వాగ్దానం కాదని, భరోసాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొ%శీ%దర, కూరాకుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, దామోదర నర్సింహులు, జలుమూరు పిఏసిఎస్ అధ్యక్షులు, దు%శీ%గ స్వామిబాబు, టిడిపి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, బగ్గు గోవిందరావు, కింజరాపు సత్యనారాయణ, మొయ్యి గోవిందరావు, దుబ్బ రామారావు, గొలివి రామకృష్ణ, వ్యవసాయ శాఖ, ఏడి, మధు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదర్బార్లో పాల్గొన్న కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రోణంకికృష్ణం నాయుడు

విశాలాంధ్ర-నరసన్నపేట: మంగళగిరిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, రోణంకి కష్ణమనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్ కు హాజరైన పలువురు తమ సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు అందించగా, వాటిని సంబంధిత అధికారులుతో చరవాణి ద్వారా మాట్లాడి, పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ లో పాల్గొన్నానని తెలిపారు. అలాగే తనతోపాటు ప్రజా దర్బార్ కార్యక్రమంలో రహదారులు, భవనాల శాఖ మంత్రి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి, బీ.సీ. జనార్దన్ రెడ్డి, అధికార సిబ్బంది పాల్గొన్నారని అన్నారు.

గ్రామాల్లో రైతన్న మీకోసం

విశాలాంధ్ర-ఆమదాలవలస: రైతులు లాభసాటి పంటల వైపు అడుగులు వేయాల ని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. గురువారం చింతలపేట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్ కు అనుగుణంగా పంట మార్పిడి పై దృష్టి సారించాలని తెలిపారు. ప్రధానంగా సేంద్రీయ ఎరువులు వాడకాన్ని వినియోగించాలని వివరించారు. పద్ధతులకు స్వస్తి చెప్పి నూతన అధిక లాభాలు ఇచ్చే పంటలను వేసు కోవాలని తెలిపారు. అలాగే ఆమదాలవలస మండ లంలో కట్యాచార్యుల పేట గ్రామంలో ఇంటింటికి అధి కారులు వెళ్లి సేంద్రీయ విధానంపై రైతులకు మెలకువ లను తెలిపారు. రైతుల రాజు చేసేందుకు ఐదు విధా నాలతో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు రైతు సేవా కేంద్రం అధికారి రజిత తెలిపారు. ఒకటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసిం గ్, ప్రభుత్వం నుంచి మద్దతు, పాడి రైతులకు అండ, పెట్టుబడులు పరిశ్రమలు అనే కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతింటి జ్యోతి, రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ: ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర-పలాస: మండలం గరుడఖండి గ్రామ సమీప పాత జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు ఘటనా స్థలంలో మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాల పాలయ్యారు. కాశీబుగ్గ ఎస్ ఐ నరసింహమూర్తి ఘటనా స్థలానికి చేరుకొన్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పలాస ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంతా ఆన్‌లైన్‌లోనే...!

- అక్రమాలు యధాతథం
- పాత ఎమ్మార్పీ ధరలకే మందుల అమ్మకాలు
- తగ్గిన జీఎస్టీ ధరలు అమలయ్యేదెక్కడ...?
- దోపిడీలో అందరికీ వాటాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం: జిల్లాలో మెడికల్ షాపుల ఏర్పాటు నిమిత్తం దరఖాస్తులు మంజూరు అదే విధంగా ప్రతి ఐదేళ్లకోసారి జరిగే రెన్యువల్స్ అన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతాయట. ఇది ఔషధ నియంత్రణ విభాగం సిబ్బంది చెబుతున్న మాట. మరి పచ్చ నోట్లు చేతులు మారేది ఎలా..? పేరుకే ఆన్‌లైన్ క్షేత్రస్థాయిలో జరిగేవన్నీ ఆఫ్‌లైన్‌లోనే అని కొందరు మెడికల్ షాపుల యజమానులు, దరఖాస్తుదారులు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను ప్రాసెస్ చేసే క్రమంలో ఔషధ నియంత్రణ విభాగం కార్యాలయంలోని ఒక తాత్కాలిక ఉద్యోగి, ఈ కార్యాలయంలోని ఒక అధికారికి ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఆయనకు సకల సౌకర్యాలు సమకూరుస్తూ ప్రైవేట్ సహాయకుడిగా ఉంటున్న ఒక దళారి ఈ మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తారనేది జిల్లాలో ఏ ఒక్క మెడికల్ షాప్ నిర్వాహకుడిని, దరఖాస్తుదారున్ని అడిగినా ఇట్టే సమాధానం చెబుతారు. పైసలు అందనిదే ఫైలు కదలదు.. ఆన్‌లైన్ ఆమోదం పొందదు అనేది దరఖాస్తుదారుల మాటగా ఉంది. ఇక జిల్లా వ్యాప్తంగా జీఎస్టీ తగ్గించినప్పటికీ అధిక శాతం మెడికల్ షాపుల్లో పాత ఎమ్మార్పీ ధరలకే మందుల విక్రయాలు జరుగుతున్నాయనేది అందరికీ తెలిసిందే. సాధారణంగా బడ్జెట్లో పనుల శాతం పెరగడం వంటివి జరిగినప్పుడు వెంటనే పాత ఎమ్మార్పీ ధరలపై కొత్త స్టిక్కర్లు పెట్టి పెరిగిన ధరలతో మందులను విక్రయాలు సాగించే మెడికల్ షాపుల యజమానులు జీఎస్టీ తగ్గించినప్పటికీ మందుల ధరలు తగ్గించకుండా రోగులను పీల్చుకు తినడం చూస్తుంటే వీరిలో మానవత్వం మచ్చుకైనా ఉందా..? అనే సందేహం కలగక మానదు. మరోవైపు కొన్ని రకాల మందులపై మాత్రమే ఐదు శాతం జీఎస్టీ అమల్లో ఉంచినప్పటికీ అన్ని మందుల కొనుగోళ్లపైన ఐదు శాతం సెంట్రల్ జీఎస్టి ఐదు శాతం, స్టేట్ జీఎస్టి అని మొత్తం 10% అదనపు జీఎస్టి కలిపి కొనుగోలుదారుల నుండి వసూలు చేస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన ఔషధ నియంత్రణ విభాగం కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం నెట్టుకొస్తోందని ఆరోపణలు ప్రజల్లో ఉన్నాయి. పెద్ద ఎత్తున మెడికల్ షాపుల్లో డిజిటలైజేషన్ జరిగిందని చెబుతున్నప్పటికీ అది ఎంత మేర వాస్తవమో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విషయమే. జీఎస్టీ దోపిడీ నేపథ్యంలో ఈ అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు బిల్లులు కూడా ఇవ్వడం లేదని కొనుగోలుదారులు వాపోతున్నారు. జిల్లా రిటైల్ మెడికల్ షాపుల వర్తక సంఘం లోని ముగ్గురు, పట్టణ మెడికల్ షాపుల వర్తకుల సంఘంలోని ఇద్దరు వ్యక్తులు ఔషధ నియంత్రణ విభాగంలోని ఒక అధికారికి మామూళ్ళు అందించే వ్యవహారంలో సహాయ సహకారాలు అందిస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని సంఘాల్లోని అసంతృప్తిపరులు బహిరంగంగానే తెలియజేస్తున్నారు. ఈ అధికారి జిల్లాకు వచ్చిన నాటి నుండి వర్తక సంఘాల్లో విభేదాలు సృష్టించి వసూళ్లను రెండింతలు పెంచినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. 1948 ఫార్మసీ యాక్ట్ ప్రకారం ప్రతి మెడికల్ షాప్‌లోను ఒక ఫార్మాసిస్టు ఉండాల్సి ఉన్నప్పటికీ 90 శాతం మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు కనిపించరు. ఇటీవల ఫార్మసిస్టుల సంఖ్య పెరిగిందని చెబుతున్నప్పటికీ అది కాగితాలకే పరిమితం కావచ్చేమో కానీ క్షేత్రస్థాయిలో కనిపించవు. అదేవిధంగా 1940 డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ జిల్లాలో ఎంత మేర అమలవుతుందో అధికారులకు తెలియంది కాదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఔషధ నియంత్రణ విభాగం రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలోని ఔషధ నియంత్రణ విభాగం పనితీరుపై, మెడికల్ షాపుల అక్రమాలపైన దృష్టి సారించినట్లయితే విస్తు గొలిపే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని జిల్లా ప్రజలు తెలియజేస్తున్నారు.

అక్రమాలు అవాస్తవం

జిల్లాలోని ఔషధ నియంత్రణ విభాగంపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని, నాణ్యతతో కూడిన మందుల విక్రయాలపై చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. మెడికల్ షాప్‌లో ఏర్పాటు రెన్యువల్స్ వంటి అంశాలకు సంబంధించి దళారులను నమ్మవద్దని, అన్ని ఆన్‌లైన్‌లోనే జరుగుతాయి అన్నారు. గడచిన నాలుగు సంవత్సరాలలో 548 శాంపిల్స్ సేకరించడం జరిగిందని ఏడి తెలియజేశారు. నిబంధనలు ఉల్లంఘించిన షాపులపై కేసులు నమోదు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలకు అదనపు భవనాలు

విశాలాంధ్ర - కొత్తూరు: స్థానిక విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలకు అదనపు భవనాలను విశాఖపట్నంకు చెందిన వైశ్యరాజు జూయలర్స్ 40 లక్షలు రూపాయలు వ్యయంతో నిర్మించి ఓదార్యం చాటుకుంది. గురువారం ఈ అదనపు భవనాలను ధాత వైశ్యరాజు ఫాల్గుణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి విద్యా కమిటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లోతుగెద్ద లక్ష్మి నారాయణ, వైస్ ఎంపీపీ లోతు గెద్దతులసి వర ప్రసాద్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ కలమాట శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-మందస: ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులు బాధ్యత యుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల కార్యక్రమంలో భాగంగా గురువారం మందస పోలీసు స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లు, కేసు ఫైల్స్ తదితరాలను పరిశీలించి రికార్డులను సక్రమంగా నిర్వహిస్తున్న విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మహిళా పోలీసులు, పోలీసు సిబ్బంది, విధివిధానాలు, బాధ్యతలు, ప్రజలతో వ్యవహరించే తీరుపై ఆరా తీశారు. పోలీసు సేవలో నాణ్యత, సమయ పాలన, బాధ్యతాయుత ధోరణిపై దృష్టి పెట్టాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులపై విచారణ పురోగతి, 60 రోజుల్లోగా ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతతో పూర్తి చేసి కోర్టుల్లో శిక్షల శాతాన్ని పెంచే దిశగా కృషి చేయాలని అధికారులు ఆదేశించారు.

అదే విధంగా, రానున్న ఎన్నికలు దృష్ట్యా సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని స్టేషన్ సిబ్బందికి సూచించారు. తనిఖీ అనంతరం ఎస్పీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ గ్రామాల సందర్శన కార్యక్రమంలో భాగంగా పరిధి గ్రామాల్లో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. గ్రామాల్లో నేరాల నివారణ, మత్తు పదార్థాల నియంత్రణ, రోడ్డు ప్రమాదల పై అవగాహన, సైబర్ భద్రతపై ప్రజలలో చైతన్యం కల్పించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో కాశీబుగ్గ రూరల్ సీఐ తిరుపతి రావు, ఎస్సై కృష్ణా ప్రసాద్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులతో మేలైన దిగుబడి

విశాలాంధ్ర-మందస: ఆధునిక సాగు పద్ధతిలో పాటిస్తే మేలైన దిగుబడిని పొందవచ్చని మందస మండలం టీడీపీ అధ్యక్షుడు భావన దుర్యోధన అన్నారు. గురువారం మందస మండలం బాలిగాం గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిసాన్ పథకం ద్వారా 14,000 మంది రైతుల ఖాతాలకు రెండు విడతల్లో నిధులు జమైనట్లు తెలిపారు. డబ్బులు ఇంకా జమ కాని రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఆధునిక సాగు పద్ధతులు ఆచరణలోకి తెచ్చితే వ్యవసాయం లాభదాయకమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి తాతారావు, భావన..డిల్లేశ్వరరావు, గున్న.విక్రం, పొందూరు.అశోక్, బి.షణ్ముఖరావు, సాంబమూర్తి, ఎం.శ్రీకాంత్, జి.ప్రశాంత్, ఎం.పాపారావు, జి.గోవిందరాజులు, జి.జయరామ్, జి.రమణమూర్తి, వి.తులసీదాసు, కె.ఉమాశంకర్, వి.బ్రహ్మ, స్థానిక రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు వితరణ

విశాలాంధ్ర - భీమిలి: సామీ వలస గ్రామానికి చెందిన గుసిడి పవన్, గుసిడి వెన్నెల వీరిద్దరూ తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బుడుమూరి సోమేశ్వరరావు పాఠశాలల్లోని విద్యార్థులు చదువు గురించి ప్రతి ఇంటికి తిరుగుతున్న సందర్భంలో కనీసం కరెంట్ మీటర్ కూడా లేకుండా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి వారి కుటుంబానికి సాయం చేయటానికి సోమేశ్వరరావు, ఎల్ఐసి అడ్వైజర్ ఆఖరి ఉమామహేశ్వరరావు ఇరువురు కలిసి ఒక పది వేల రూపాయలు ఇవ్వటానికి నిశ్చయించుకొని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారి కుటుంబానికి పదివేల రూపాయలు కరెంటు మీటరు, కరెంట్ సామానులు కొనుక్కోవడానికి అందించడం జరిగింది. వీరి కుటుంబ పరిస్థితి గమనించి పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు రాజేశ్వరరావు కూడా 2000 రూపాయలు ఇచ్చినట్లు చైర్మన్ తెలియజేశారు. తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ ఎఫ్ఎ బి2 పరీక్షల్లో ప్రథమా ,ద్వితీయ, తృతీయ స్థానాల పొందిన నల్లి రిషిత, మద్దిల భారతి, బొట్టు కార్తీక్ లకు ఒకటవ వార్డు నెంబర్ మధ్యలో గురు నాయుడు, నల్లి సూరిబాబు బహుమతులు అందించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు డి.శ్రీనివాసరావు తెలిపారు. మద్దిల గురు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నటువంటి పిల్లల మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు గ్రామానికి, గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు . ప్రభుత్వ పాఠశాల పిల్లలను ప్రోత్సహిస్తూ వివిధ రకాల బహుమతులు అందిస్తున్న గ్రామ నాయకులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , ఎస్ఎంసి కమిటీ మెంబర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంపీ సీఎం రమేష్ మాతృమూర్తికి నివాళులు

విశాలాంధ్ర - పెందుర్తి : అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి చింతగుంట రత్నమ్మ అంత్యక్రియల్లో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని ఘన నివాళులర్పించారు. గురువారం కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం, పొట్లదుర్తి గ్రామంలో నిర్వహించిన చింతకుంట రత్నమ్మ అంత్యక్రియల్లో అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, భీమిలి శాసనసభ్యులు గంట శ్రీనివాసరావు సహా పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నాయకులతో కలసి రమేష్ బాబు పాల్గొన్నారు. రత్నమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన అనంతరం ఎంపీ సీ.ఎం. రమేష్ తండ్రి మునిస్వామి నాయుడు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని తెలిపారు. రత్నమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

పెన్షనర్ సమస్యలపై పిఎఫ్ కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర - తగరపువలస: చిట్టివలస జూట్ మిల్లు విశాఖపట్నం పిఎఫ్ కమిషనర్ అవినాష్ కుమార్‌కు జూట్ మిల్ పిఎఫ్ వెరిఫికేషన్ ఆడిటర్, జూట్ మిల్లు పెన్షన్లు విభాగం కూడా దామోదర బాబాజీ మోర్ అప్పలరాజు, సింగిడి అప్పారావు, చిల్లా అప్పారావు మొదలగు వారు కలిసి పెన్షనర్ సమస్యలపై విన్నవించారు. ప్రతి జూట్ మిల్ పెన్షన్ కు వచ్చేటప్పుడు ఆధారు బ్యాంకు ఎకౌంటు లింకికి సీకేవైసీ ప్రతి ఒక కొత్త ఫన్షనర్స్ ఆధార్ తో పాటు రేషన్ కార్డు అలాగే ఓటర్ ఐడి పాన్ కార్డు జిరాక్స్ తోటి పెన్షన్ ఫార్వర్డ్‌కి యు ఏ ఎన్ నెంబర్ కా అనుసంధానం పెన్షన్ అవుతుందని ఈ విషయాలన్నీ కొత్త జూట్ మిల్ పెన్షన్లకు పోయే

వారందరికీ కూడా తెలియజేయమని చెప్పడం జరిగిది. ఈ విషయాలను కార్మిక కుటుంబాల కొత్త పెన్షన్‌లందరూ కూడా గమనించాలని చిట్టివలస జూట్ మిల్ పెన్షన్ సంఘము నుండి తెలియజేస్తూ అలాగే కమిషనర్ వారిని జూట్ మిల్లు యాజమాన్యం వారిని ఫార్వర్డ్ చేయాలని కోరడం జరిగిది. వారు కూడా సానుకూలంగా స్పందించి తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జూట్ మిల్ పెన్షన్ల సంఘం దామోదర, బాబాజీ, మరో అప్పలరాజు, సింగిడి అప్పారావు, జిల్లా అప్పారావు పాల్గొన్నారు.

అవంతిలో డిసెంబర్ 6న ప్రగ్యాన్ 2కె25 పోలీ ఫెస్ట్

విశాలాంధ్ర - తగరపువలస: అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్), తగరపువలస క్యాంపస్‌లో అవంతి పాలిటెక్నికల్ కాలేజీ ఆధ్వర్యంలో " ప్రగ్యాన్ 2కె25" స్టేట్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని డిసెంబర్ 6న తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఈ ఉత్సవానికి వివిధ కళాశాలలు నుండి విద్యార్థులు తయారు చేసిన క్రొత్త, క్రొత్త ప్రయోగాలపైన నైపుణ్యం, భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేయనున్నారు. అలాగే మారుతున్న పరిస్థితులనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు ఈ సాంకేతిక ఉత్సవములో ఉపదేశిస్తారు. ఈ సాంకేతిక ఉత్సవంలో ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రెజెంటేషన్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రములను అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందచేస్తారని, ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ , డిప్లొమా ఇంచార్జి ప్రిన్సిపాల్ బి. జగదీశ్వర్‌రావు, శేషు ఆమిటి తెలియచేశారు.

ముగిసిన జాతీయ దత్తత అవగాహన సదస్సు-2025

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ ఆంధ్రప్రదేశ్ మహిళా శిశు సంక్షేమ శాఖతో కలిసి విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ దత్తత అవగాహన సదస్సు-2025 విజయవంతంగా ముగిసింది. 400 మందికి పైగా విధాన నిర్ణేతలు, నిపుణులు, దత్తత కుటుంబాలు మరియు శిశు సంరక్షణ సంస్థలు ఈ సదస్సులో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమం సారా ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎం. వేణు గోపాల్ రెడ్డి హృదయపూర్వక స్వాగతంతో ప్రారంభమైంది. సభ్య కార్యదర్శి భావన సక్సేనా ప్రజెంటేషన్ ఇచ్చారు. దత్తత వ్యవస్థను నైతికంగా మరియు పిల్లలకే కేంద్రబిందువుగా బలోపేతం చేయడానికి తీసుకునే చర్యలను వివరించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డబ్ల్యుసిడి కార్యదర్శి ఏ. సూర్యకుమారి, తెలంగాణ కార్యదర్శి అనిత రామచంద్రన్ రాష్ట్ర స్థాయిలో అమలవుతున్న మద్దతు వ్యవస్థలను వివరించారు. తెలంగాణ, ఒడిశా, ఉత్తరాఖండ్ మరియు చండీగఢ్ నుంచి వచ్చిన ప్రతినిధులు తమ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఉత్తమ విధానాలను వివరించారు. 2025 జాతీయ దత్తత అవగాహన సదస్సు, భారతదేశంలోని దత్తత వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలకంగా నిలుస్తుందని భావిస్తున్నారు. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ప్రేమ, భద్రత, స్థిరత్వం, మరియు జీవితాంతం సంరక్షణ అందించే కుటుంబాన్ని పొందేందుకు అవసరమైన విధానాలు, చర్యలు, సూచనలు ఈ సదస్సు ద్వారా రూపొందే అవకాశం ఉంది.

ఉత్సహంగా ఎస్ఎఫ్ఐ ఏయూ స్టూడెంట్స్ ఫెస్ట్

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 25,26,27 తేదీలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని ఓపెన్ ఎయిర్ థియేటర్ లో ఏ.యు స్టూడెంట్స్ ఫెస్ట్ - 2025 నిర్వహించడం జరిగింది. ఈ ఫెస్ట్ ప్రధానంగా విశ్వవిద్యాలయం శతాబ్ది సందర్భంగా పురస్కరించుకొని సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. సాంస్కృతిక ఉత్సవాల కార్యక్రమాల నిర్వహణకు మూడవ రోజు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా జాయింట్ సెక్రెటరీ/ఫార్మర్ జె.ఎన్.యు స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఐసి గోస్, యూనివర్సిటీ మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు %ఏెటబ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్ నర్సింగరావు గారు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్ మోహన్, రాష్ట్ర ఉపాధ్యాయులు ఎల్ .జే నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథుల మాట్లాడుతూ"విద్యార్థులు విద్యా రంగంలో మాత్రమే కాకుండా సాంస్కృతిక రంగంలోనూ తమ ప్రతిభను చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మరియు అధ్యక్షులు డి.వెంకటరమణ, జి.అజయ్, యూనివర్సిటీ కార్యదర్శి, అధ్యక్షురాలు ఎం కుసుమాంజలి, ఆర్ హర్షిత్ , సంజయ్, తరుణ్, సోమేశ్, ప్రగతి,నిఖిల్,మానస,సునీల్, సతీష్ మరియు యూనివర్సిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులందరినీ ఈ సాంస్కృతిక ఉత్సవంలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను కనపరిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.